



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం






•సంపుటి : 4 •సంచిక : 223 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ సోమవారం 09 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# పరామర్శకు వెళ్లి పాట్లు.. అడ్డంగా బుక్కయిన కిషన్ రెడ్డి!



**అక్షరవిజేత తెలంగాణ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రులకు, నాయకులకు బాధిత ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. గత వారం నుంచి కంటిపై కునుకు లేకుండా మున్నేరు కారణంగా ఖమ్మం నీట మునిగిం ది. అయితే.. గత రెండురోజులుగా కొంత తేరుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. కానీ, ఇంతలోనే శనివారం మరోసారి కుండపోత వర్షం కురవడంతో ఖమ్మం మరోసారి జలమయమైంది. దీంతో సర్కారు సహాయక చర్యలు చేపట్టింది. అయినా ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షంతో మున్నేరుకు భారీగా వరద చేరుకుంటోంది. దీంతో బాధితులకు సహాయం అందించడం కూడా కష్టంగా మారుతోంది. ఇదిలావుంటే.. బాధితులను ప రామర్శించేందుకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి రంగంలోకి దిగారు. ఖమ్మంలోని దంసలా పురం పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆయన పరామర్శించారు. అయితే.. ఈసంద ర్భంగా బాధిత మహిళలు పెద్ద పెట్టున తమ గోడు వినిపించడంతోపాటు.. మంత్రిపై రుసరుసలాడారు. తమకు ఎలాంటి సాయం అందడం లేదని.. చచ్చామో.. బతికామో చూసేందుకు వచ్చారా? అని ప్రశ్నించారు.

అయితే.. వారి ఆగ్రహం తగ్గిన తర్వాత కేంద్ర మంత్రి అనునయించే ప్రయత్నం చేశారు. అన్ని సహాయక చర్యలు చేపడతామని.. బాధితులను ఆదుకునేందుకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. తక్షణ సాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉందని కూడా తెలిపారు. దీంతో బాధితులు శాంతించారు. ఈ పర్యటనలో సీనియర్ నాయకుడు కొండా విశ్వేశ్వర రెడ్డి కూడా ఉన్నారు. ఇదిలావుంటే.. ఖమ్మానికి వరద పోటు తప్పడం లేదు. మధిర మండలం చిలుకూరు వద్ద వైరా నది పొంగి పొర్లుతోంది. దీంతో రోడ్డుపైకి వరద ప్రవాహం వచ్చి చేరింది. దీంతో రాకపోకలు నిలిపివేశారు.

## డేంజర్‌గా మున్నేరు..

మున్నేరు ప్రవాహం జోరుగా సాగుతోంది. దీంతో ఇక్కడ డేంజర్ జోన్‌గా అధికారులు ప్రకటించారు. ప్రవా హం 16 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. 24 అడుగులు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. ఇదిలావుంటే.. మున్నేటి వరద ప్రభావం ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలపైనా పడింది. దీంతో ఇక్కడి లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం బీసీ సామాజిక నేతకు టిపిసిసి అధ్యక్షుడిగా ఇవ్వడం గొప్ప విషయం

**– తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన సభ్యులతో కలిసి తన కార్యాలయలాంలో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం గౌడ సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకం గౌడ సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుం దన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా గౌడ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను మరింతగా పెంచుతుందని అన్నారు .మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గౌడ సామాజిక వర్గం తరఫున రాహుల్ గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్ ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ రాపర్తి జానయ్య గౌడ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్య

**నియోజకవర్గం లో భక్తిశ్రద్ధలతో గణనాథులకు పూజలు**







**అక్షర విజేత, తాండూరు** దండాలయ్యా.. ఉండ్రాలయ్యా.. అంటూ తాండూరు నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి భక్తిశ్రద్ధలతో గణనాథుని కొలిచారు.శనివారం వినాయక చవితి సందర్భంగా గణనాథుని కి యూత్ సంఘాలు రోజులుగా శ్రమించి అందంగా మండపాలను చేసి మండపాల్లో విద్యుత్ దీపాలు అలంకరించి భక్తి శ్రద్ధలతో వేధపండితుల మంత్రాల మధ్య వినాయకులను ప్రతిష్టించి పూజించారు. తాండూరు నియోజకవర్గం లోని గ్రామ గ్రామాల్లో వాడ వాడలో పావ్ వినాయక చవితిని అంగరంగా వైభవంగా పూజలు నిర్వహించారు.

# ఇటీవలే కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా జిల్లాలో జరిగిన నష్టం వివరాలను పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలి

**– సూర్యాపేట జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన అనిత రామచంద్రన్**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** ఆదివారం ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ వర్షాల వలన జిల్లాలో జరిగిన నష్టం వివరాలు తెలుసుకునేందుకు సాయత్రం జిల్లాకు వచ్చిన సందర్భంగా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక అధికారి కి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలోని పంచాయతీ రాజ్ నీటిపారుదల, వ్యవసాయ శాఖ, మునిసిపల్ ,విద్య, వైద్య శాఖ, విద్యుత్ ,రోడ్లు భవనాలు, రెవెన్యూ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ , **dwo** , డిటిడిఒ శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు , సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి రైతు వివరాలు, ఇండ్లు కూలిపోయిన బాధితుల వివరాలు, వర్షాల కారణంగా కూలిపోయిన నష్టం సంబంధించిన ప్రభుత్వ ఆస్తుల వివరాలు, రొడ్లు , విద్యుత్, ప్రాజెక్టుల వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో మొత్తం డ్యామేజ్ అయిన ఇళ్లు, ఇరిగేషన్ సంబంధించి మేజర్, మైనర్ చెరువుల డ్యామేజ్ అయిన వాటి సంబంధించిన వివరాలు, ఆర్ అండ్ బి , **eepr** , మున్సిపల్, వ్యవసాయ, విద్యుత్ శాఖ లకు సంబంధించిన పూర్తి నష్టం వాటిల్లిన వివరాల ప్రతిపాదనలు పంపాలని తెలిపారు . ఈ సమావేశం లో ఆదనపు కలెక్టర్ రేవెన్యూ బియస్ లత, **RDO** లువేణుమాదవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, **ceo** అప్పారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధి అధికారులు, తదితరులు పాల్గోన్నారు

# ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి

**- శాయంపేటలో ఏకలవ్యుడి విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే జీఎస్సార్**





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం - హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుడి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలటు కలిసి హాజరై, ఏకలవ్యుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏకలవ్యుడి జీవితం ద్వారా ఏకాగ్రత, సమభక్తిని ప్రతి వ్యక్తీ అలవర్చుకోవాలన్నారు. భారతంలో ఏకలవ్యుడిది చిన్న పాత్ర అయినా, ఆదిమ జాతి నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎరుకలి కులస్తులు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని, సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మైలారంలో పోలీస్ కానిస్టేబుల్ అరికిల్ల శ్రీధర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

- మండలంలోని మైలారం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ అరికిల్ల శ్రీధర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న వయసులోనే శ్రీధర్ గుండెపోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల వేముల మహేందర్ గౌడ్ హర్షం



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** టీపీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల గౌడ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, వివాదరహితుడిగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షనీయమన్నారు. గౌడ సామాజిక వర్గం నుంచి ఒక జాతీయ పార్టీకి టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం శుభపరిణామమన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకంతో బడుగు, బలహీన వర్గాల ప్రజానీకానికి న్యాయం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేసి..రాష్ట్రంలో కులగణన చేపట్టి..బీసీలకు 42 శాతం కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేలా మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ కోరారు.

# మరిపెడ లో హెలికాప్టర్ తిరుగు ప్రయాణంలో కేంద్ర మంత్రి



**అక్షర విజేత మరిపెడ:-** భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల సందర్శన నిమిత్తం ఖమ్మం జిల్లా నుండి హైదరాబాద్ తిరుగు ప్రయాణం మరిపెడ లో హెలికాప్టర్ లో బయలుదేరిన కేంద్ర బొగ్గు గనులశాఖ మాత్యులు జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,సమాచార, హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, లను కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, కేంద్రమంత్రి జిల్లాలోని వరద బాధితులకు అందిస్తున్న సేవల గురించి వివరాలు అడగగా, జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు, వాతావరణ సూచనల మేరకు రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున యంత్రాంగం, అధికారులతో ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు,

# తండాలపై పక్షపాతం చూపిస్తున్న సంబంధిత అధికారులు



**అక్షరవిజేత: నర్సింహులపేట** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నర్సింహులపేటమండలంలోని,బక్కతండకు పోయే దారిలో ఉన్నటువంటికుంట కట్ట తెగడం వలన బండ మీది తండ, పొట్యా తండ, వంకాయ తండ వాసులకు మండల కేంద్రానికి రాకపోకలు బంద్ అయి నానా అవస్థలు పడుతున్నారు, అసలే వర్షాకాలం పైగా సీజనల్ వ్యాధులతో జ్వరాలతో బాధపడుతుంటే సంబంధిత శాఖ అధికారులు వచ్చి ఫోటోలకు పోజులిచ్చి వెళ్ళిపోయారుతప్ప వారు చేసింది ఏమిలేదని వాపోయారు.అదే జిల్లా రహదారులైతే యుద్ధ ప్రాతిపాదికన మరమ్మతులు చేయిస్తారు కానీ. తండ రోడ్లపై అధికారులకు పక్షపాతం ఎందుకని ప్రశ్నిస్తున్నారు జ్వరాలతో బాధపడుతున్న వృద్ధులు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలను హాస్పిటల్ కి తీసుకెళ్దామంటే సరైన రోడ్డు మార్గం లేక నరకయాతన అనుభవిస్తున్నామని తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు ఇకనైనా ఆరోగ్య శాఖ వారు వచ్చి తండాలను సందర్శించి మెడికల్ క్యాంపు పెట్టాలని, అదేవిధంగా సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

# సూర్య ఆటోమొబైల్ ప్రోపరేటర్ రమేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన

**-మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రమేష్ కుమార్ తన పాత ఆటోమొబైల్ షోరూమ్ ను ఆలంపల్లి నుంచి నూతనంగా సొంత జాగాలో నిర్మించుకున్నటువంటి స్థలంలో ఆదివారం ఉదయం ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరై రమేష్ కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్, సీనియర్ దళిత నాయకులు నాసన్పల్లి దేవదాస్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

**-వినాయక ఉత్సవ కమిటీ మరికల్**





**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని మరికల్ వినాయక ఉత్సవ కమిటీ వినాయక చవితి - గణపతి స్థాపన మొదటి రోజు కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో, పూజా కార్యక్రమం నిర్వహించారూ,అదే విదంగా గత ఏడాది లడ్డు, కలశం,పండ్లు వేలంలో దక్కించుకున్న వారికి, శాలువతో సన్మానించి, భగవత్ గీత, రామాయణం పుస్తకములు బహుమతిగా అందించారు,

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు,

# చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గోరికొత్తపల్లి మండల వాస్తవ్యులు,మాజీ( పిఎసిఎస్) చైర్మన్,మాజీ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర నాయకులు కీ.శే తుమ్మలపల్లి మోహన్ రావు ఇటీవల మరణించగా మరియు కాంట్రాక్టర్ సూరం రవీందర్ మాతృమూర్తి కీ.శే సూరం జయలక్ష్మి , అదే విధంగా అనారోగ్యంతో మరణించిన కీ.శే శ్రీరాం సమ్మయ్య గారు ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ గండ్ర వెంకట రమణా రెడ్డి

# దాతృత్వం చాటుకున్న జయపురం కాంగ్రేస్ కార్యకర్తలు



**అక్షరవిజేత:నర్సింహులపేట** ఇటీవల కురిసిన బారీ వర్షాల వరద తాకిడి వల్ల మండలంలోని జయపురం గ్రామంలోని అన్న స్వామి కుంట గండి పడి వరద ముంపునకు గురైన 25 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు నిత్యవసర వస్తువులుఅందించి దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బాల్లెం ఐలయ్య, నేలకుర్తి వెంకటరెడ్డి, బొల్లం వాసు చెన్న మల్లయ్య, అశోక్
సూరయాకయ్య, మందుల వెంకన్న, మందుల భాస్కర్ మందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ మిత్ర ఆధ్వర్యంలో రిజిటెడ్ ఎంప్లాయిడ్ కార్యదర్శి అంకం చంద్రమౌళి 70వ జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత, దేవరకొండ** : దేవరకొండ పట్టణంలోని ఓల్డ్ ఏజ్ హెూమ్ లో లైన్స్ మిత్ర ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయ్ అసోసియేషన్ కార్యదర్శి, లైన్స్ మిత్ర మాజీ అధ్యక్షులు అంకం చంద్రమౌళి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఆయనకు స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించి 70వ జన్మదిన వేడుకలు వయో వృద్ధుల సమక్షంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా లైన్స్ మిత్ర సీనియర్ నాయకురాలు సంధ్యారెడ్డి, అధ్యక్షులు కూరెల్ల కృష్ణ చారి మాట్లాడుతూ లైన్స్ మిత్రకు చేసిన సేవలు మరువలేవని నిండు నూరేళ్ళు, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో,విరాజిల్లుతూ, సమాజానికి, సంఘానికి,సంఘ శ్రేయసుకు తోడ్పడాలని కోరారు. పుట్టినరోజు సందర్భంగా వయోవృద్ధులకు మిఠాయి, బిస్కెట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి మాతలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా అంకం చంద్రమౌళి మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు మీ మధ్య జరుపుకోవడం చాలా సంతోష దాయకమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ జ్ఞాపకాలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌరోజు బ్రహ్మాచారి, వనం బుచ్చయ్య, పగిడిమర్రి జానకమ్మ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**అక్షర విజేత,రాయికల్:** రాయికల్ మండల కేంద్రంలో ఆదివారం రాయికల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నాగమల్ల శ్రీకర్, ఎం.డి ముజాఫర్ గౌరవ అధ్యక్షునిగా, ఉపాధ్యక్షులుగా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకరయ్య,కోశాధికారిగా గుర్రాల వేణు,సంయుక్త కార్యదర్శిగా నాగిరెడ్డి రఘుపతి,కార్యవర్గ సభ్యులుగా బొమ్మకంటి వెంకటరమణ,పటేల్ నరేందర్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్,వాసరి రవి యాదవ్, లింబాద్రి,ఎనుగంటి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి,పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న పాత్రికేయులకు మా కార్యవర్గం ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు.

# వరద బాధితులకు అండగా నూకల నరేష్ రెడ్డి

## -తన వంతు కృషితో బాధితులకు 270 కిట్ల పంపిణీ

**అక్షర విజేత మరిపెడ:-** డోర్నకల్ నియోజక వర్గంలోని ముంపు గ్రామాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు డోర్నకల్ ఎమ్మెల్యే జాటో రామచంద్రనాయక్ పంపిణీ చేశారు.మరిపెడ మండలం ఉల్లె పల్లి,సీతారం తండా,మోదుగుల గడ్డ తండా,దుబ్బ తండా లో 270 మందికి బాధితులకు సరుకుల పంపిణీ చేశారు.స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి బాధిత కుటుంబాలకు సహాయం చేసేలా చొరవ చూపి ఆదుకోవాలని నూకల నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ నేతల గ్రామంలో పలువురు దాతలు సహకారంతో ఇత్యవసరాల సరుకులు పంపిణీ చేసిన వాళ్లకు తక్కువేనని అన్నారు. ఇంట్లో ఉన్న సామాన్లను కొట్టుకుపోయాయని సర్టిఫికెట్లు సైతం చేతికి అందకుండా పోయాయి అని వాపోతున్నారు. చివరికి వరద పోయింది బురద మిగిలిందని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు. కోళ్లు మేకలు గొర్లు అన్ని కొట్టుకుపోయాయని ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని అన్నారు ఎమ్మెల్యే ని కోరుతూ మాకు నివాస స్థలం తో పాటు ఇల్లు కట్టించి ఇక్కడ నుండి తరలించాలని గ్రామం ప్రజలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ రామచంద్రు నాయక్,కాంగ్రెస్ నాయకులు రాంలాల్, గంధసిరి అంబరీష, మెంచు అశోక్ గౌడ్,కాలం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# డ్రైనేజీ తీసి పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం దేవులపల్లి రాజేందర్



**అక్షర విజేత నంగునూరు:-** నంగునూరు మండల కేంద్రంలో 6 వార్డు లో గత 20 రోజుల క్రితం డ్రైనేజీ నుండి తీసినటువంటి కుప్పలను తీపించకపోవడం గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే అని.ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్లి అన్నారు ఆయన మాట్లాడుతూ 5.6 రోజుల నుండి కురుస్తున్న వర్షానికి ఈ కుప్పల తో దోమలు. ఈగలు తో. ప్రజలకు డెంగీ. మలేరియా. చికెన్ గున్యా. జ్వరం లాంటివి వచ్చి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది కాబట్టి తక్షణమే ఆ కుప్పలు తీపించగలరని డిమాండ్ చేశారు గ్రామ పరిధిలో ఉన్నటువంటి చెత్తను తొలగించి గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్రామంలో పిచ్చి మొక్కలు గడ్డి బాగా పెరిగినందున దోమలు విపరీతంగా వస్తున్నాయి దీన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే గడ్డి మందు పిచికారి చేపించాలని పరిశుభ్రతను పాటించాలని గ్రామపంచాయతీ అధికారులకు మేము హెచ్చరిస్తా ఉన్నాము లేనియెడల . ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడిస్తామని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు. మండల్ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి బొక్కల రాజు. దేవులపల్లి కృష్ణ. బడే లక్ష్మయ్య. దేవులపల్లి చింటూ. నాగిల్ల రామ కిష్టయ్య. తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే పూజించాలి

## -రెండవ రోజు గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**అక్షర విజేత నంగునూరు :-** నంగునూర్ మండల్ తిమ్మాయపల్లి గ్రామంలో శ్రీ మంకాలమ్మ దేవాలయంలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని గణేష్ నవరాత్రుల సందర్భంగా పర్యావరణహితం కోసం పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి మట్టితో చేసిన వినాయకుని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించడం జరిగింది ఆలయ నిర్వాహకులు, యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసినటువంటి వినాయకులను పూజించడం యువకులు చిన్నారులు వాటిలో ఉండే కెమికల్ ద్వారా క్యాన్సర్ బారిన పడడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు చర్మ సంబంధ వ్యాధులు, రావటం అదేవిధంగా చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా సకల జీవకోటి ప్రాణవాయువులు చనిపోవడం జరుగుతుంది వాతావరణము కలుషితమై పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుంది అని అన్నారు కావున అందరూ పర్యావరణహితం కోసం మట్టి విగ్రహాన్ని పూజించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాక్ యూత్ సభ్యులు, ఆలయ నిర్వాహకులు రెడ్డి సంఘం సభ్యులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



# వరద బాధితులకు అండగా మాజీ మంత్రి హరీష్ రావు

## -300 కిట్లను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**అక్షర విజేత మరిపెడ:-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో బాల్నిదర్మారం సీతారాం నాయక్ తండ ఉల్లిపల్లి వరద బాధితులను పరామర్శించి వారికి 300 నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, వారు మాట్లాడుతూ వరద బాధితులకు అండగా ఉంటామని ప్రభుత్వం వెంటనే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి ఈ బాధితులను అండగా చూసుకుంటామన్న మాటను నిలబెట్టుకోకుంటే మీయం ప్రతిపక్షంగా అన్ని విధాలుగా ప్రజల వెంట ఉంటామని వారికి నష్ట పరిహారం చెల్లించకుంటే ఊరుకోమని అన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం బాధితులకు ఏమాత్రం సహాయం అందించలేదని స్వచ్ఛంద సంస్థలు ఎవరు కి తోచిన విధంగా వాళ్లు మాత్రమే సహాయం చేస్తున్నారని అన్నారు వరద బాధితులు రోడ్డున పడ్డారని ఈ ప్రభుత్వం నుంచి ఏ మాత్రం ఇప్పటివరకు సహాయం చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఏమైనా వచ్చి హాయ్ బాయ్ అనుకుంటూ తిరుగుతున్నారని ప్రజలు అంటున్నారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాగ్రంధాలయసంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, మాజీ ఓడిసియంయస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీయంపిపి గుగులోత్ వెంకన్న, భారాస నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మన్ననలు పొందుతున్న ఏ. ఈ.ఓ.బాబు



**అక్షర విజేత :నర్సింహులపేట** మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, ప్రభుత్వ సెలవు దినమైనప్పటికీ నర్సింహులపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, రైతుల పంట నష్టం గురించి వివరాలు సేకరించడానికి పడమటి గూడెం గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండ్ల చెరువుకట్ట తెగి రైతులకు ఆకస్మిక నష్టం ఏర్పడడంతో వాగులు వంకలు దాటుకుంటూ ,గుట్ట సైతం ఎక్కిదాని క్రింద ఉన్న రైతులను కలిసి పంట వేసిన క్షేత్రాలను సందర్శించి పంట నష్టపోయిన వివరాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా నర్సింహులపేట గ్రామంలో కూడా రైతులను కలిసి వివరాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణనాథుడికి పూజలు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన లక్ష్మి గణనాథుడిని మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా, పలు వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ ప్రజలపై ఆ గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. వినాయక చవితి పండుగను పట్టణంలోని ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా జరుపుకోవాలని వారు కోరారు.

## క్రీడాకారులకు ట్రాక్ దుస్తులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామనికి చెందిన 30 మంది యువ క్రికెట్ క్రీడాకారులకు దొంతి కాంగ్రెస్ నాయకులు చుక్క శ్రీనివాస్ 30 మంది క్రికెట్ క్రీడాకారులకు తన సొంత డబ్బుల నుండి ట్రాక్ దుస్తులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్త చేతుల మీదుగా పంపిణీ చేయించినారు.

ఈ సందర్భంగా నవీన్ గుప్తా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించడం అభినందియమని, ఆటల వల్ల ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మురళీకృష్ణ, జగని వేణు, జావేద్, వడ్ల రాజు, గంట శ్యాము, పిట్ల వేణు కుమార్ ,జీవన్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో ఆదుకున్న రక్త దాతలు



**అక్షర విజేత, రాయికల్:** రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామ యువకులు వేర్వేరు సందర్భాల్లో తమ ఊరి నుండి ముగ్గురు యువకులు వచ్చి రక్త దానం మరియు రక్త కణాలు దానం చెయ్యడం జరిగింది.కిష్టంపేట కు చెందిన జోగినిపల్లి తిరుపతి డెంగ్యూ జ్వరంతో బాధపడుతుండగా వైద్యులు అత్యవసరంగా 'ఏ' పాజిటివ్ రక్త కణాలు ఎక్కించాలని తెలుపగా నిన్న కిష్టంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ జానా గోపి ఇవ్వగా, నేడు తిరుపతి కి లింగంపెల్లి సుధీర్ రక్త కణాలు ఇచ్చారు. అనంతరం రక్త నిధి కి గ్రామ స్నేహితులు కలిసి వెళ్లగా అక్కడే మాల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన వాణి కి ప్రసవ నిమిత్తం 'ఓ' పాజిటివ్ రక్తం అవసరం ఉండగా, స్నేహితులలో ఒకరు చాంద్ పాషా 15 వసారి , మరొకరు కట్ట సురేష్ మొదటి సారి మేమున్నాం అంటూ ముందుకు వచ్చి రక్త దానం చెయ్యడం జరిగిందనీ మనిషికి మనిషికి సహాయం చేయడంలో చాలా తృప్తి ఉందని రక్త దాతలు సంతోషం వ్యక్తం చేస్తూ, తదుపరి రక్త దాతలు గర్భిణీస్త్రీ ని పరామర్శించి పాప ప్రసవించడం తో శుభాకాంక్షలు తెలియజేశామని రక్త దాతలు తెలిపారు.

ఆపదసమయంలో రక్తాన్ని ఇచ్చినందుకు, రక్తదాతలకు గర్భిణీ బంధువులు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.
రక్త దానం చేసిన యువకులను గ్రామ ప్రజలు మరియు జానా గోపి, రియాజ్, అడెపు హరికృష్ణ,ఆవుల రాజశేఖర్, కట్ట శ్రీనివాస్,సిరిపురపు సత్తయ్య, హైమద్, గుర్రంరాజు,ఆకులశ్రీనివాస్,అభినందించారు .

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

-ముంపుకు గురైన పంటలు పరిశీలించిన ఎమ్మెల్యే
-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక సందర్శన
-లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత







**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** భారీ వర్షాల వల్ల ముంపుకు గురై పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం వేమనపల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. మొదట సుంపుటం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుబిడే కిష్టయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారని తెలిసి వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాణహిత నది వరదల వలన ముంపునకు గురైన పంటలను అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత రైతులతో మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే అన్నారు.

### వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా అన్ని రకాల మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

### లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

నీల్వాయి గ్రామంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలలో ఆడపిల్లలు గల తల్లిదండ్రులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రాచర్ల, ముల్కలపేట గ్రామాల మధ్యలో గల వంతెనలు, ముంపునకు గురైన పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. మామడ గ్రామనికి సంబంధించిన తాత్కాలిక వంతెనను పరిశీలించి మళ్ళీ పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీవీ5 రిపోర్టర్ జలగం శేఖర్ సేవలు వెల కట్టలేనివి

### -ఘన నివాళులర్పించిన తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు





**అక్షర విజేత:తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిది :**సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టు జలగం శేఖర్ సేవలు వెలకట్టలేనివని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్, టీ యూ డబ్ల్యూజే రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి లు అన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ అకాల మృతికి సంతాపంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం ఎదుట డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు.మీడియాలో శేఖర్ పాత్రను జర్నలిస్టులు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, కుటుంబ క్షేమం వదిలి సమాజ క్షేమమే లక్ష్యంగా జర్నలిస్టులు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వారిని మీడియా సంస్థలు, ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో శేఖర్ తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడని, అందరితో కలివిడిగా ఉండి స్నేహభావం చాటే వాడని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపూరి అశోక్ గౌడ్,143 జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రాజు,ఎలక్ట్రాన్, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ కృష్ణ ప్రసాద్, గజ్జల వినోద్ రెడ్డి,జర్నలిస్టులు ఎ.కృష్ణ, సాంబశివ,సాదు సుమన్, ఏకాంతం, భాస్కర్, దుర్సోజు వీరాంజనేయులు,వేర్పుల మహేష్, పల్లె దేవేందర్ గౌడ్,జిలకర రాజు ,రాంబాబు,దయాకర్, సురేందర్,అమీర్,పూర్ణచందర్, ,,కిషన్, ఉపేందర్,దిలీప్,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

**-గుర్తూర్ లో పెరమాండ్ల పిచ్చమ్మ సంస్మరణ సభ**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూర్ మండల కార్యదర్శి ఎం.డి యాకుబ్**






**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** ఈ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయి మల్లు అధ్యక్షతన పెరుమాండ్ల పిచ్చమ్మ వర్ధంతి సభ జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ, జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమరజీవీ కామ్రేడ్ పెరుమండ్ల జగన్నాదం జీవిత బాగస్వామి కామ్రేడ్ పెరుమండ్ల పిచ్చమ్మ మరణం ఉద్యమానికి వారు అన్నారు. ఆనాడు మానుకోట ప్రాంతంలో భూస్వామ్య గుండాలు సాగించిన దౌర్జన్యాలకు వెతిరేకం గా ప్రజల పక్షాన పోరాడిన కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ జగన్నాధం సాగించిన పోరాటలను ఓరవలేని భూస్వాములు అతివాదగ కాంగ్రెస్ , నక్సలైట్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది. జగన్నాధంకు అండగా నిలిచినా కామ్రేడ్ పిచ్చమ్మ నేటికీ ఎర్రజెండా ముద్దు బిడ్డగా నిలిచారు. నేటి ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడకుండా వాళ్ళ బలహీనతలను ఆసరా చేసుకుని పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ గత 75 సంవత్సరాలుగా పాలించిన పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు ఈ సందర్భంగా ఎప్పటికైనా పేద బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులే అధికారంలో ఉండాలని, అలా ఉండనంత కాలం గూర్చివ భూస్వామి పార్టీలు ప్రజలను పట్టి పీడిచుకొని సొమ్ము చేసుకోవాలని చూస్తారని వారు అన్నారు. రాష్ట్రంలో గాని దేశంలో గాని సత్యం నయం కమ్యూనిస్టులే అని, ప్రజల మధ్యల అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉన్నారని, కమ్యూనిజమే అజేయమని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాఖుబ్, సోమిరెడ్డి మార్క, సాంబయ్య, ఉమ్మగాని యాకయ్య , జగన్నాథం శిష్యులు రాంనర్సయ్య, గుద్దేటి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పెరమండ్ల గుట్టయ్య సిపిఎం నెల్లికుదురు మండల నాయకులు ఇసంపల్లి సైదులు,మార్క సుధాకర్, సోమయ్య, చామకూరి ఐలయ్య, దొమ్మటి సోమయ్య, బొల్లం మమత, వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు తిలక్ బాబు లెనిన్ బాబు, పుష్పలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ఇన్చార్జిల పాలన.!

**-గొప్పలు ప్రసంగాల వరకే..అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో!**

**-కానరాని వసతులు,భద్రత లేని,దుర్భర పరిస్థితుల్లో విద్యార్థులు.**

**-హెచ్చుమీరుతున్న బెదిరింపులు.ఆందోళనలో విద్యార్థులు,తల్లిదండ్రులు.!**

**-ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇష్టారాజ్యమని పలు ఆరోపణలు.**

**-గత ఫలితాలే చెబుతున్నాయి.!**

**-అవినీతి అధికారులుగా మార్చింది ఎవరు?**

**-పరిష్కారం,వసతులకై అధికారులది,ప్రభుత్వాలదే బాధ్యత.**

**-అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పై ప్రత్యేక వ్యాసం.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** విద్య అందరికి కావాలి,ప్రతి ఒక్కరి సొంతం అంటారు,ప్రతి ఒక్కరు చదువుకోవాలి ప్రతి ఒక్కరు ఎదగాలి అంటారు కానీ ఎక్కడ అది కనిపిస్తలేదు...ఎందుకంటే చదువుకోవడానికి ఉచిత విద్య పేరుతో కొన్ని గురుకులాలలో కొంతమంది చేస్తున్న అవినీతి ఇందుకు నిదర్శనం. ఆన్లైన్లో దరఖాస్తులు అంటారు,కానీ చివరికి పేదవారికి అర్హులకు రాదు, మిగిలి ఉన్న సీట్లను ఓ ఎమ్మెల్యే, ఓ మంత్రి,నాయకుడు చెప్పాడనో, రికమండేషన్ ద్వారా పూర్తి చేస్తారు. కానీ అసలు చదువుకోవడానికి అవకాశం ఉంది అర్హత ఉన్న పేద,మధ్యతరగతి వాళ్ళకు సీట్లు ఇవ్వరు. కానీ వచ్చిన సలహాలు మాత్రం ఇస్తుంటారు చాలామంది. ఇక మరి బాలికలు ఎలా చదువుకుంటారు ఎలా విద్యలో రాణిస్తారు? ప్రగతి సాధిస్తారు? ఆలోచించాలి అందరూ ప్రతి ఒక్కరు,ఆలోచించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నది....మన నాయకులు అయితే ఏదైనా సమావేశంలో ప్రసంగాలు మాత్రం గొప్పలుగా ఉంటాయి,, చివరికి అఆలు రాని వాళ్ళు కూడా విద్య గురించి చెప్పడం,విద్యా వ్యవస్థ గురించి మాట్లాడం, ఉపాధ్యాయుల గురించి మాట్లాడటం చూస్తుంటే ఒక సందర్భంలో ఆ విద్యాసరస్వతి మాత ఎక్కడ పారిపోతుందోనని భయమేస్తుంది.

### ఫీజులు వసూళ్లు చేయడం పైన ఉన్న శ్రద్ధ.. నాణ్యమైన విద్య ఎక్కడ లేదు.

ముఖ్యంగా విద్యారంగంలో ప్రైవేటు భాగస్వామ్యం కారణంగా లాభా పేక్షతో కూడిన నేపథ్యంలో అరకొర వసతుల మధ్యన అధిక పనిని తీసుకోవడానికి ఆరాటపడుతున్నటువంటి యాజమాన్యాలు పని పరిస్థితుల మెరుగుదల గురించి,భద్రత గురించి మాత్రం ఆలోచించడం లేదు.ఇందుకు ఉదాహరనే పదవ తరగతి,ఇంటర్మీడియట్ ఫలితాలను చూస్తే ఇట్టే తెలిసిపోతుంది...కేవలం షాద్ నగర్ నియోజకవర్గాన్ని తీసుకుంటే, రెండు మూడు ప్రైవేట్ పాఠశాలలో ఫలితాలు తప్ప,ఎక్కడ కూడా 10/10 వచ్చిన దాఖలాలు లేవు,కనీసం 8/8,గ్రేడ్ దాటింది లేదు.ఎందుకిలా జరుగుతుందని అటు యాజమాన్యాలు గాని,ఇటు విద్య అధికారులు గానీ రివ్యూ చేసింది లేదు,తనిఖీలు చేసింది లేదు.ఒక్క ఫరూక్ నగర్ మండలంలోనే ఇంచుమించు 70కి పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉంటే,అందులో ముందుగా చెప్పుకున్నట్లుగా ఏ ఒక్క పాఠశాలలో ( రెండు మూడు పాఠశాలలు మినహాయిస్తే) మిగతా వాటిలో అన్ని 5 గ్రేడ్స్ దాట లేదంటే,విద్యారంగంలో విద్యాధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా ఇట్టే చెప్పవచ్చు... మరి ఇలాంటి విద్యా అధికారులు,యాజమాన్యాలు,ఉపాధ్యాయులు ఉంటే ఇక అనుకున్న లక్ష్యం నెరవేరినట్టే.!ఏదైమైనా ముందుగా ప్రతి ఒక్క పేరెంట్స్ తల్లిదండ్రులు మారి పాఠశాలలో,హాస్టల్లలో ఏం జరుగుతుంది, పిల్లలను అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన హక్కులు,వసతులపైన ప్రత్యేక ఫోకస్ పెడ్తే తప్ప నాణ్యమైన విద్య,ఆణిముత్యాల్లాంటి విద్యార్థులు తయారు కారని గుర్తించండి,గుర్తిద్దాం...!

### చిన్నపాటి నిర్లక్ష్యం..మొత్తం వ్యవస్థకే తీరని అన్యాయం.!

చిన్నపాటి నిర్లక్ష్యం చేసినా కూడా జరిగే పరిణామాలు పెద్ద మొత్తంలో జరుగుతున్నట్లు ఇటీవల కొన్ని ప్రయివేట్ పాఠశాలలో,హాస్టల్లల్లో సంఘటనలను బట్టి తెలుస్తున్నది కదా! ప్రభుత్వ పరువు ప్రతిష్టను దిగజార్చే సంఘటనలు జరుగుతున్నప్పటికీ కూడా కొన్ని ప్రైవేటు యాజమాన్యాల పైన ఉక్కు పాదం మోపడానికి ప్రభుత్వ చర్యలు తీసుకుని సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు చొరవ చూపడం లేదంటే అది పాలకుల యొక్క నిర్లక్ష్యమే అని చెప్పక తప్పదు...అందుకు తగిన మూల్యం చెల్లించవలసి వస్తున్న సందర్భంగా,ఇకనైనా సిబ్బందిని పెంచి,విద్యార్థులకు రక్షణ గురించి ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా తమ కర్తవ్యాన్ని సరిగా నిర్వర్తించాలని అటు విద్యార్థి సంఘాలు,తల్లిదండ్రులు చెబుతున్నారు.అందుకు తగిన సలహాలు సూచనలను నిపుణుల నుండి తీసుకోవడంతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడు మాత్రమే పత్రికల్లో ఇలాంటి కథనాలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కావు,జరగకూడని సంఘటనలు జరగవు..భద్రతగా,ఆత్మవిశ్వాసంగా,బాధ్యతాయుతంగా సిబ్బంది కూడా పనులు చేయడానికి ఆస్కారం ఉంటుంది.ముఖ్యంగా మహిళా సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా పూర్తి భద్రత కల్పించాలి...పకడ్బందీగా వసతులను,కల్పించి కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతగానో ఉన్నది...

**విశ్లేషణ, వ్యాసకర్త, బాలు ముదిరాజ్,రంగారెడ్డి బ్యూరో.!**

# ప్రజలు వేడివేడి ఆహారం తీసుకోవాలి

**-డాక్టర్ గుగులోతు రవి కుమార్**



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో వరద ముంపు గ్రామలైన సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లిల లో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాల్లో మొత్తం 90మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశు భ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియ జేయాలన్నారు. ప్రజలు వేడివేడి ఆహారపార్ధాలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, , ఆచార్యులు, నర్సయ్య ఏఎన్ఎం కళ్యాణి , ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# మరిపెడలో గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**

**- ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవటంతో ఆగ్రహం**



**అక్షర విజేత మరిపెడ:-** డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రు నాయక్ మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గురుకులంలో విద్యార్థుల స్థితిగతులను గురించి ఆరా తీసేందుకు గురుకులం సందర్శించారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ గురుకులంలో అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను, తరగతి గదులు, విశ్రాంతి గదులను పరిశీలించారు. భోజనం మెనూ గురించి ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టకా మరో మారు వస్తానని, విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తామన్నారు.

# అరేబియన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్







**అక్షర విజేత జహీరాబాద్ ప్రతినిధి** జహీరాబాద్‌లోని సిద్ధి ఇంటర్నేషనల్ హెూటల్ ఆదర్శనగర్ ఎక్స్ రోడ్ పక్కన ఉన్న ఏకే కాంప్లెక్స్‌లో ఢిల్లీ దర్బార్ అరేబియా రెస్టారెంట్ ను ప్రారంభోత్సవ వేడుకలను హాజరు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్ తమ బృందంతో పాల్గొని ప్రారంభించడం జరిగింది ఆనంతరం హెూటల్ యజమాని శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖురేషి మోతీరం మొహమ్మద్ యూనుస్ రాములు నేత తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన జిల్లా కమిటీ సభ్యులు....
జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయితబోయిన రాంబాబు గౌడ్, బుక్క రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయి గౌడ్, కార్యదర్శి నందిపాటి సైదులు, కోశాధికారి వేల్పుల ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దోసపాటి అజయ్ గౌడ్, పుట్ట రాంబాబు గౌడ్ , కొమ్మగోని సైదులు గౌడ్ పాల్గొన్నారు...

## అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక ప్రత్యేక పూజలు

**-రాచకొండ శివకుమార్ అడ్డా యూత్ కస్తూరి బజార్**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధునికి ఘనంగా పూజలు ప్రారంభించినారు నవరాత్రులు తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించనున్నారు కేంద్రం తో పాటు వినాయకుని మండపాల వద్ద ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించినారు కార్యక్రమంలో భాగంగా రాచకొండ శివకుమార్ కస్తూరి బజార్ కాలనీలో వారి వీధిలో అర్చకులు ఇరు వంటి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు ప్రజలు నిర్వహించారు.

## పల్లె పల్లెలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య

**- ఘనంగా పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య**



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండల వ్యాప్తంగా శనివారం వినాయక చవితి పండగ సందర్భంగా అన్ని గ్రామాల్లో వాడవాడలా మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. గణనాధులకు యూత్ సంఘాలు , మండపాలను ఏర్పాటు చేశారు మండపాల దగ్గర విద్యుత్ దీపాలతో అలంకరణలు ఏర్పాటు చేశారు దుద్దెడ, వెలికట్ట, రవీంద్ర నగర్, బందారం, విశ్వనాధ్ పల్లి, ఆరేపల్లి, రాంపల్లి, కొండపాక, మర్పడగ, తిమ్మారెడ్డిపల్లి కుకునూరు పల్లి ,లకుడారం, మాతపల్లి,మంగోల్, తిప్పారం గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో విగ్రహాలు ప్రతిష్ఠించినట్లు . వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని . పోలీస్ శాఖ ఆధ్వర్యంలోవినాయక మండపాల వద్ద మండపాల ఇన్చార్జులు అందుబాటులో ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుకునూరుపల్లిలో బొజ్జ గణపయ్యను దర్శించుకున్న సిఐ లతీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ తీర్థ ప్రసాదాలు స్వీకరణ

## రోహిత్ పిల్లల హాస్పిటల్ పై చర్యలకు వెనుకడుగు

**-ట్రాఫిక్ ఇబ్బందుల గురించి అక్షర విజేత కథనంలో ప్రచురించిన కూడా చర్యలు నీళ్లు**

**-మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు ఉన్నట్లు ఆరోపణలు**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః** జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని రోహిత్ పిల్లల హాస్పిటల్ ముందు వెహికల్స్ పార్కింగ్ వల్ల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని అక్షర విజేత పత్రిక కథనంలో ప్రచురించిన కూడా ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రోజురోజుకీ ట్రాఫిక్ పెరిగి రోడ్డుపై వేకిల్స్ పార్కింగ్ చేయడం వల్ల కాలినడకన వెళ్లే వాళ్లకు మరియు హెవీ వెహికల్స్ వెళ్లేటప్పుడు రోడ్డుపై వెహికల్స్ ఉండటం వలన ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి ఐదు నుండి పది నిమిషాల టైం పడుతుంది అని ఇలా జరగడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు చెప్పుకోస్తున్నారు. తొర్రూరు నుండి చింతలపల్లికి వెళ్లే మెయిన్ రహదారిగా ఉన్న రోడ్డు కావడం వలన రోడ్డుపై పార్కింగ్ చేయడం వలన ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఆరోపణలు.హాస్పిటల్ కి పార్కింగ్ ప్లేస్ లేకపోవడం గమనార్హం. రోహిత్ పిల్లల హాస్పిటల్ లో కనీస వసతులు కరువయ్యాయని ఆరోపణలు. కనీసం కూర్చోవడానికి కూడా ప్లేస్ లేకపోవడం ఆశ్చర్యం, హాస్పిటల్ లోపల సరిపడా ప్లేస్ లేకపోవడం వలన రోడ్డుపై నిలబడుతున్నామని హాస్పిటల్ కి వచ్చిన బాధితులు గుసగుసలాడుతున్నారు.

### మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు

మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన మున్సిపల్ అధికారులకి మామూల్లు దండిగానే అందుతున్నాయని ఆరోపణలు. బలంగా వినిపిస్తున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోహిత్ పిల్లల హాస్పిటల్ పై చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రజలు కోరుకుంటున్నారు.

## కాయిన్స్ వేటలో కంత్రీ సార్లు.. కోట్ల ఆశలతో యూబిట్ ఊబిలో సామాన్యులు గిలగిలా..!



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి :** క్లాసులు చెప్పాల్సిన సార్లు.. కాసుల కోసం దారి తప్పుతున్నారు. నిర్మల్ జిల్లా కాయిన్స్ వేటలో పడి తమ వృత్తికే కళంకం తెస్తున్నారు. ఒకటికి పది.. పదికి వంద అన్న తీరున.. లక్షకు.. పది లక్షలు.. పది లక్షలకు కోటి రూపాయలంటూ ఆశ చూపుతూ యూబిట్ ఊబిలోకి దించుతున్నారు.

కాయిన్స్ వేటలో కంత్రీ సార్లు.. కోట్ల ఆశలతో యూబిట్ ఊబిలో సామాన్యులు గిలగిలా..!

క్లాసులు చెప్పాల్సిన సార్లు.. కాసుల కోసం దారి తప్పుతున్నారు. కాయిన్స్ వేటలో పడి తమ వృత్తికే కళంకం తెస్తున్నారు. ఒకటికి పది.. పదికి వంద అన్న తీరున.. లక్షకు.. పది లక్షలు.. పది లక్షలకు కోటి రూపాయలంటూ ఆశ చూపుతూ యూబిట్ ఊబిలోకి దించుతున్నారు. చెప్పినట్టుగానే లక్ష పెడితే పది లక్షలు.. పది లక్షలు పెడితే కోటీ నెల రోజుల్లోనే కళ్ల ముందు కాసులు గలగల కనువిందు చేస్తుండటంతో తెలిసిన వారిని ఈ ఊబిలోకి లాగేస్తున్నారు. త్రీస్టార్లు.. ఫైవ్ స్టార్లు.. మీ ఊర్లో మీరే రియల్ స్టార్లు అంటూ నమ్మబలకడంతో.. ఈ దందా మూడు కాయిన్లు.. ఆరు కోట్లు అన్నట్టుగా సాగుతోంది. నిర్మల్ జిల్లాలో ఇప్పుడు ఏ మండలంలో చూసిన క్రిప్టో కరెన్సీ మాటే వినిపిస్తోంది.

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీ రాజ్యమేలుతోంది. ఈ మండలం ఆ మండలం అన్న తేడా లేకుండ జిల్లా అంతటా విస్తరించి కోట్లకు పడగలెత్తుతూ సామాన్యులను నిండా ముంచేందుకు రెడీ అయింది. ఈ దందాలో కీ రోల్ అంతా ప్రభుత్వ ఉద్యోగులదే కావడంతో దందా జోరుగా సాగుతోంది. ఇప్పటికే నిర్మల్, కడెం, ఖానాపూర్, తానూర్, బైంసా , ముథోల్ మండలాల్లో యూబిట్ కాయిన్.. క్రిప్టో కరెన్సీలో భారీగా పెట్టుబడులు పెట్టిన వ్యక్తులు.. మొదటి రెండు నెలలు దండిగా సంపాదన రిటర్న్లు లో రావడంతో మరింత మందిని ఈ దందాలోకి లాగినట్టు తెలుస్తోంది.

చట్టబద్ధత లేని యూబిట్ కాయిన్ చైన్ వ్యాపారంలో కీ రోల్ అంతా ప్రభుత్వ టీచర్లు , పోలీస్ సిబ్బందిదే అని తేలడంతో నిర్మల్ జిల్లాలో కలకలం రేగింది. వారం రోజుల క్రితం నేరుగా ఎస్పీ కి అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ప్రత్యేక చొరవ తీసుకుని ఈ యూబిట్ కాయిన్ చైన్దందా గుట్టును రట్టు చేశారు. ఇప్పటికే ఐదుగురు ఏజెంట్లను అరెస్టు చేయగా వారంత ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో ఒత్తిడి అదే స్థాయిలో వచ్చినట్టు సమాచారం. అవేమీ పట్టించుకోకుండా ఎస్పీ జానకీ నిర్మల్ ఈ చైన్ దందా పై మరింత ఫోకస్ పెట్టినట్టు సమాచారం.

ఈ దందా లో ఇప్పటికే ఆర్మూర్ ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, కడెం మండలంలోని నవాబ్పేట్కు చెందిన సల్ల రాజ్కుమార్, సాయికిరణ్తో , నిర్మల్కు చెందిన కండెల నరేశ్, గంగాధర్, మహేశ్ బిట్కాయిన్ పేరిట ఆన్లైన్ మోసాలకు పాల్పడ్డారని ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. రూ. లక్ష పెట్టుబడి పెడితే ప్రతి నెలా రూ.14 వేలు వస్తాయని చాలా మంది అమాయకులను దందాలోకి దింపినట్టు గుర్తించామని ఎస్పీ పేర్కొన్నారు. ఇప్పటివరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రూ.50 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్టు ప్రాథమికంగా గుర్తించామని%ా% కాయిన్ల ఆశలో వేల మంది అప్పులు చేసి మరీ ఈ దందాలో పెట్టుబడి పెట్టినట్టు తమ దృష్టికి వచ్చిందని.. ఈ బిట్ కాయిన్ దందాలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కొందరు రిపోర్టర్లు, రియాల్టర్లు, ప్రైవేట్ ఉద్యోగులు , రాజకీయ నాయకులు ఉన్నట్టుగా గుర్తించినట్టు తేలింది.

అరెస్ట్ అయిన నిందితుల తోపాటు మరో 40 మంది టీచర్లు ఈ దందాలో కీలక పాత్ర పోషించినట్టు పోలీసుల విచారణలో తేలింది. జిల్లాలో పెద్ద ఎత్తున కొనసాగుతున్న యూబిట్ కాయిన్ దందాపై రాష్ట్ర సైబర్ క్రైం పోలీసులు సైతం నిఘా పెట్టినట్లు సమాచారం. నిర్మల్ ఎస్పీ పంపిన నివేదిక ఆధారంగా సైబర్ క్రైం ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఈ దందాపై ఆరా తీసినట్టు సమాచారం. బైంసా డివిజన్ లోనే పెద్ద మొత్తంలో లావాదేవీల సాగినట్టు.. సరిహద్దు జిల్లాలకు కూడా ఈ కాయిన్ దందా పాకినట్టు తెలుస్తోంది. నిందితుల అరెస్ట్ తో అలర్ట్ అయిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు యాప్ ను డీయాక్టివేట్ చేయగా.. మరికొందరు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లారని తెలుస్తోంది.

డాలర్లు పోగేయొచ్చని అమాయకులకు ఎర వేసిన ఏజెంట్లు.. నెలల వ్యవధిలో తాము కోటీశ్వరులం అయ్యామని ఆధారాలతో చూపి బురిడీ కొట్టించినట్టు తెలుస్తోంది. భారత్ లో క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్ దందా అక్రమం కావడంతో.. ఈ కాయిన్ల దందాలో భాగస్వామ్యులై కోట్లు గడించిన ప్రతి ఒక్కరిని ఆధారాలతో సహా చట్టం ముందు దోషులుగా నిలబెట్టడానికి నిర్మల్ జిల్లా పోలీసులు పనిలో ఉన్నారు.

# శ్రీ రామేశ్వరుని దేవాలయంలో ముగిసిన శ్రవణ మాసం ప్రత్యేక భజనలు అన్నదానం



**అక్షర విజేత జహీరాబాద్ ఝరాసంగం ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కొల్లూరు గ్రామంలో శ్రీ రామేశ్వరుని మందిరంలో గత 41 రోజులుగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రావణమాసం ప్రత్యేక భజనలు ముగిశాయి .మానిషి మనుగడ ఒక్క దైవంతోనే ముడిపడి ఉందని అలాంటి దైవంను మరచిపోకుండా నిత్యం మన ఆత్మలో ఆ పరమాత్మను నిలుపుకున్నప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందని శ్రీకాంత్ పాటిల్ అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా శ్రావణమాసం లో ప్రత్యేక భజనలు చేస్తున్నామని భక్తి భావం ఉన్నప్పుడే మనిషికి ముక్తి లభిస్తుంది అని మానవ మనుగడకు భక్తి ఎంతో ముఖ్యమని అన్నారు. అలాగే ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భజనకు సహకరించిన పెద్దలకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు రోజున అన్నదానంతో పాటు 41 రోజులుగా భజనలు చేసిన భక్తులను శాలువలతో ఘనంగా సన్మానించారు.భజన కార్యక్రమంలో నందు పటేల్ భజన మండలి సభ్యులు కాశీ నాథ్ నాగనాథ్,గురు.ఓం బబ్లూ సుభాష్, సంగమేశ్,సంగన్న బాబు,ఉమేష్, బాణోత్ సుభాష్, విరాన్న చింతల గట్టు శివరాజ్ నాగేష్ విష్ణు,శుభకర్, విఠల్, పాండు బీరప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన

**-బొగ్గు గనులశాఖ మాత్యులు జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,సమాచార, హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనద్ కేకన్**

**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధిః** భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల సందర్శన నిమిత్తం ఖమ్మం జిల్లా నుండి మరిపెడ మండల కేంద్రంకు వచ్చిన కేంద్ర బొగ్గు గనులశాఖ మాత్యులు జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,సమాచార, హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, లను కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, తదితరులు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి జిల్లాలోని వరద బాధితులకు అందిస్తున్న సేవల గురించి వివరాలు అడగగా, జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. వాతావరణ సూచనల మేరకు రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున యంత్రాంగం, అధికారులతో ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



# చెరువు కట్ట ఆధునీకణకు ఎమ్మెల్యే హామీ

**-జలకలతో పొమాల్ పల్లి-కొండారెడ్డి పల్లి పెద్ద చెరువు.**

**-హర్షం వ్యక్తం చేసిన ఇరు గ్రామాల ప్రజలు.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గత రెండు మూడు రోజులుగా కురిసిన వర్షానికి కేశంపేట మండలంలోని పొమాల్ పల్లి-కొండారెడ్డిపల్లి రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన పెద్ద చెరువు నిండి శనివారం రాత్రి అలుగు పారడంతో ఇరు గ్రామాల ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఇరు గ్రామాల ప్రజలతో కలిసి ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించి,చెరువు పై గంగమ్మ తల్లికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కొండారెడ్డిపల్లి పోమాల్ పల్లి చెరువు కట్టను ఆధునీకరించే నిర్మాణ పనులు వెంబడే చేపట్టాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అధికారులకు సూచించారు.చెరువు కట్ట ఆధునీకరణ పనులు చేపట్టడానికి కావాల్సిన అనుమతులు అన్ని నేను చూసుకుంటానని చెప్పడంతో ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,, పెద్ద చెరువు నిండితే సుమారు మూడు గ్రామాలతో పాటు సుమారు 30,40 గ్రామాలకు నీటి కొరత ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్,మండల అధ్యక్షులు గూడ వీరేష్,కొండారెడ్డి పల్లి సీనియర్ నాయకులు పల్లె ఆనంద్,పోమాల్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నిదురం కృష్ణయ్య యాదవ్,ఉప సర్పంచ్ అనుమగల్ల రమేష్, కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ స్వాతి బాలేశ్వర్,శివ,సురేష్ రెడ్డి,దంగు శీను,కరుణాకర్ రెడ్డి,భాస్కర్ గౌడ్ ,శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మండల నాయకులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు...

# సోషల్ మీడియా లో వస్తున్న వదంతులను నమ్మవద్దు

## నిర్మల్ డిఎస్పీ గంగా రెడ్డి

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** దొంగలుగా భావించి ఇంజన్ లో పొగలతోఆగిపోయిన కూరగాయల బొలెరో వాహనం దారులను కొట్టిన వ్యక్తులపై చట్టరీత్య చర్యలు ఆదివారం తెల్లవారుజామున సుమారు గా 2:50 గంటల సమయంలో భైంసా నుండి నిర్మల్ వైపు వెళుతున్న బొలెరో వాహనం ఇంజన్ లో పొగలు రావడం వల్ల నరసాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లో రోడ్ పైన ఆగిపోయింది. కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో మేకలు , ఆవులు దొంగతనాలు జరుగుతున్నాయని ఇక్కడ గస్తీ తిరుగుతున్న రాంపూర్ వారు బైంసా వాస్తవ్యులు ఇద్దరినీ దొంగలుగా భావించి వారినీ కొట్టటం జరిగింది మరియు వారికి స్వల్ప గయ్యలు అయ్యాయనీ నర్సాపూర్ ఎస్సై విచారణ జరిపించగా బైంసా వసులని మరియు కూరగాయల వ్యాపారం చేస్తుంటారని మరియు వారిమీద గతంలో ఎటువంటి కేసులు లేవని తెలుసుకున్నారు. వారిని దొంగలుగా భావించి చేయి చేసుకున్నటువంటి వారి మీద కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.దీని మీద సోషల్ మీడియాలో ప్రసారం జరుగుతున్న వదంతులని ఎవ్వరూ నమ్మవద్దు అని డిఎస్పి గంగరెడ్డి పత్రికా ముఖంగా సూచించారు.వాట్స్ అప్ గ్రూప్ లో వస్తున్న సమాచారాన్ని నిజానిజాలు తెలుసుకోకుండా పంపకూడదనీ ఈ వదంతులని సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వారి మీద ఆ వదంతుల్ని క్రియేట్ చేసిన వారి మీద కూడా చర్యలు తీసుకోనపడుతాయని సూచించారు.



### వర్షానికి కూలిన ఇల్లు.

# దంపతులకు తీవ్ర గాయాలు

**-బాధితులకు తక్షణ సాయంగా బియ్యాన్ని అందజేసిన ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్.**





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని నంద్యాల చూస్తామని అన్నారు బీజేవైఎం.కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్. గత రెండు మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షానికి తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పోతుగంటి చెన్నమ్మ,యాదయ్యలకు సంబంధించిన ఇల్లు కూలి,వారికి తీవ్ర గాయాలు కావడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్, తన మిత్రభిప్రాంతంతో కలిసి ఆదివారం దర్శించారు. ఈ విషయాన్ని సీనియర్ నాయకులు,బిజెపి కల్వకుర్తి పోరాట నాయకులు తల్లోజి ఆచారి కి చరవాణి ద్వారా సమాచారం అందించారు.ఆయన పిలుపుమేరకు గాను, తక్షణ ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యాన్ని యాదయ్య చెన్నమ్మ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,మండల తహసిల్దార్ ద్వారా సమాచారాన్ని ప్రభుత్వం అందించి,ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి చేరేలా చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. పద్మ అనిల్ ముదిరాజ్ తో పాటు సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, యువ నాయకులు నూకం రమేష్, పద్మ గణేష్, వికాస్,నరేష్,రాజు,వెంకటేష్, మహేందర్, శేఖర్,మధు ఉన్నారు...

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ట్ లో(సెప్టెంబర్ 9న) సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో జిల్లాస్థాయి అధికారులను క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించేందుకు గాను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించినందున, వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో భారీ వానలు పడే అవకాశం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి, ప్రజావాణి దరఖాస్తులతో సోమవారం కలెక్టర్ కార్యాలయమునకు రావొద్దని, వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

## – సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ

ఎన్నికల సమయంలో నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాటిఎన్నికల సభల్లో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను భర్తీ చేస్తారని హామీ ఇచ్చి ఉన్నారని, రాష్ట్రంలో మూడు వంతుల ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ లేక ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులే ఎవరి గది వారు శుభ్రం చేసుకునే దుస్థితి ఇవాళ రాష్ట్రంలో నెలకొని ఉన్నదని గత సంవత్సరం ఆయా గ్రామపంచాయతీలోని సిబ్బందితోనే ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించారని , కనీసం ఈ ప్రభుత్వమైనా అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని ఆయన కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినిల సంఖ్యకు తగువిధంగా మరుగుదొడ్లు లేవని రాష్ట్రవ్యాప్తంగా 70% పాఠశాలలకు రక్షిత మంచినీటి సౌకర్యం లేదని స్వాతంత్రం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా తాగడానికి మంచి నీళ్లు ఇవ్వండి మహాప్రభో అని విద్యార్థులు ప్రభుత్వాన్ని దేభరించడం బాధాకరమని ఆయన వ్యాఖ్యారించారు.

# తెలంగాణలో గత తొమ్మిది నెలలుగా పరిపాలన పూర్తిగా విఫలమైంది

**-ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు లక్షల రుణమాఫీ చేసే ఆలోచన ఉందా లేదా??**

**-రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి రైతు భరోసా వెంటనే ప్రారంభించాలి బి ఆర్ఎస్ పార్టీ డిమాండ్**

**-15000 రైతు భరోసా మీద రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత ఉందా లేదా??**

**-వరద బాధితుల విషయంలో ప్రభుత్వానికి అవగాహన లేక ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేకపోయారు**

**-రెండు లక్షల రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం ఒక స్పష్టత తీసుకోవాలని రైతులకు క్లారిటీ ఇవ్వాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఏమనుకుంటుంది ఏం చేద్దాం అనుకుంటుంది ఎంతవరకు రుణమాఫీ చేస్తారు ఒక స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు

క్యాబినెట్ మంత్రులు పూటకో మాట పొంతన లేని సమాధానాలు వారానికో మాట రోజుకో మాట ముఖ్యమంత్రి ది ఓ మాట చెప్పాల్సిన పరిస్థితి ఉందని రాష్ట్ర క్యాబినెట్ లో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో అట్టర్ ప్లాప్ అయిన ప్రభుత్వం రైతాంగాన్ని గందరగోళ పరిస్థితులలోకి నెట్టేసిందని అన్నారు

ముఖ్యమంత్రికి మంత్రులకు సరియైన అవగాహన లేకపోవడమే ప్రతి విషయంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎద్దేవా చేశారు రైతు రుణమాఫీ 49 వేల కోట్లు చెప్పి మళ్లీ దాన్ని 31 కోట్లు అని మరోసారి చెప్పి బడ్జెట్లో 26 వేల కోట్లు పెట్టామని ఇప్పటివరకు 18 వేల కోట్లు రిలీజ్ చేశామని చెప్పి ఇప్పటివరకు పదివేల కోట్లు కూడా చేర్చలేదని తెలియజేశారు.

బ్యాంకుల నుండి సమాచారం తీసుకుని రైతులను మోసం చేయడం కొరకు అగ్రికల్చర్ అధికారులను కలవాలని బ్యాంకులను కలవాలని కలెక్టర్ ను కలవాలని మళ్లీ ఇప్పుడు మీ ఊరికే పంపిస్తామని రాష్ట్రంలో ఉన్న రైతులకు ఒక స్పష్టత లేకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల ముందు రైతులను మోసం చేసిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు మోసం చేయాలని చూస్తుందని ఇంతకంటే దుర్మార్గమైన ప్రభుత్వం ఇంకోటి ఉండదని అన్ని రంగాల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని 2014 కంటే ముందు ఏ పరిస్థితి అయితే ఉందో విద్యుత్ రంగంలో ఆ పరిస్థితి మళ్ళీ తీసుకొచ్చారని ముఖ్యమంత్రి స్థాయి నుండి మంత్రుల వరకు వ్యక్తిగత సంపాదన మీద పడ్డారని ప్రజలకు సేవలు అందించాలన్న ఆలోచనలో ఏ ఒక్కరూ లేరని అన్నారు. రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం ఒక స్పష్టత తీసుకోవాలని రైతులకు క్లారిటీ ఇవ్వాలని మిమ్మల్ని నమ్మి 2 లక్షల రుణమాఫీ చేస్తారని 15000 రైతు భరోసా ఇస్తారని నమ్మి రాష్ట్ర రైతులు మొత్తం మీకు ఓట్లు వేసి అవకాశమిచ్చారని మిమ్మల్ని గెలిపించింది రాష్ట్ర రైతాంగమే అన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు, రెండు లక్షల రుణమాఫీ చేసే ఆలోచన ఉందా లేదా రాష్ట్ర ప్రభుత్వ స్వస్థత ఇవ్వాలని వానాకాలం వచ్చే సమయం వచ్చిన రైతు బంధు లేదు రైతు భరోసా లేదు వెంటనే రైతు భరోసా ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

ఖమ్మం సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ నర్సంపేట ములుగు ఆదిలాబాద్ చాలాచోట్ల లక్షలాది పంట నష్టం అయ్యిందని పెట్టుబడి సాయం ఇవ్వక ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు వరద బాధితుల విషయంలో ప్రజలు అధికారులు నాయకుల నుండి ఏ సహాయం అందలేదని తెలిపినట్లు తెలియజేశారు ప్రభుత్వానికి సోయం ఉందా ముందస్తు ప్రణాళిక లేక రాష్ట్ర ప్రజలను రైతులను ఇబ్బందులు పాలు చేస్తుందని పరిపాలన అనుభవం లేక మీ సోమరితనంతో వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేకపోయారని మండిపడ్డారు

ప్రతిపక్షంగా మా పాత్ర మేము పోషిస్తుంటే మాకు ఆటంకాలు కలిగిస్తున్నారని తెలియజేశారు.

# అడవిలోని గణపతికి ఆలయం నిర్మించాలి

## -విద్యా భారతి గణేశానంద స్వామీజీ

**అక్షర విజేత కొండపాక :** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో మహా గణపతి కొన్ని వందల సంవత్సరాలుగా ఎండకెందుతూ వాన తడుస్తూ ఉన్న గణపతి చిత్రాన్ని ఫేస్బుక్లో అప్లోడ్ చేయగా గణపతి పీఠానికి సంబంధించినస హైదరాబాద్ బంజారాహిల్స్ కు చెందిన విద్యా భారతి గణేశానంద స్వామిజి విచ్చేసి ఇలాంటి విగ్రహాలు అరుదుగా ఉంటాయి ఈ స్వామి పేరు చింతామణి గణపతి అంటారని స్వామి వారు పేర్కొన్నారు. గతంలో 2020 సంవత్సరంలో స్వామీజీ ఈ గణపతిని దర్శించినట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలు గడిచిన స్వామీజీ వారు అప్పుడు ఈ ప్రాంతంలో మహా దేవాలయం నిర్మించాలని సంకల్పించారు. కానీ స్థానికులు స్పందించనందున ఆ దేవాలయం నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ధార్మిక సంస్థలు ఆధ్యాత్మిక కేంద్రాలు పూనుకొని ఆ దేవాలయాన్ని నిర్మిస్తారని ఆశిస్తున్నామన్నారు. కాచం నవీన్ కుమార్, ఉప్పల రాజు పాండురంగం, మంగోల్ మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్



,చారి లగిశెట్టి కనకయ్య ,వీరేశం సుదర్శన చారి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి అండగా నేనున్నా

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్



**అక్షర విజేత : పెద్ద వంగర, మహబూబాబాద్ ప్రతినిది** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాము శ్రీనివాస్ తల్లి పాము ఉప్పమ్మ(70) వృధాప్యంతో మృతిచెందరు వారి విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ ఉప్పమ్మ భౌతికయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మీకు మీ కుటుంబసభ్యులకు మేము ఎల్లప్పుడు అండగా ఉంటా ఆని మనోధర్యాన్ని అందించరు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బమ్మెరబోయిన రవి,మహిళా అధ్యక్షురాలు బొమ్మెరబోయిన రేణుక,ఉపాధ్యక్షురాలు గద్దల పద్మ,గదేరాజు వెంకటేష్,కమ్మగని ఐలయ్య,బెల్లంకొండ సాగర్,తండల సంపత్,మరియు ఓరుగంటి శివ, తండాల మహేందర్,పద్మశాలి సంఘం మండల ఉపాధ్యక్షుడు వేముల వెంకటాద్రి,పాము లక్ష్మణ్,సుధీర్,కోట సురేష్,సాలిడెంది యాకేష్,కొండ అనిల్,మధు గోపాల్,హరిష్, చిలుకమారి సత్యనారాయణ, పాము ప్రకాష్, సలిదండి శివరాముల, ఎం.డి యకుబ్,చింత భాస్కర్,బాను సాయి,మరియు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాశోజు సోమచారీ తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే చోరువాత గుండ్లకుంట చెరువుకు మరమత్తులు



**అక్షర విజేత, తాండూరు** గత వారం రోజుల క్రితం ఎడతేరిపి లేకుండా కురిసిన వర్షాలకు తాండూర్ నియోజకవర్గం లోని యాలాల్ మండలంలోని గుండ్లకుంట చెరువు వరద నీళ్ళు ఉదృతంగా ప్రవహిస్తుడటంతో హాజీపూర్ & కిష్టపూర్ గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తెలుసుకొని, ఆదివారం ఇరిగేషన్ శాఖ అధికారులను చెరువును సందర్శించాలని ఆదేశించడం జరిగింది, ఎమ్మెల్యే ఆదేశాలతో చెరువును సందర్శించి గ్రామలలోకి వరద నీరు రాకుండా తక్షణమే చెరువు మరమ్మత్తు పనులను ప్రారంభించిన అధికారులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి,మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తం,బిసి సెల్ ప్రైసెడెంట్ అమృతప్ప,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు హనుమంతు, మహిపాల్, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ గుండ్లకుంట చెరువు వల్ల కలుగుతున్న ఇబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం తో తక్షణమే స్పందించి అధికారులను చెరువును సందర్శించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారని, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ప్రజలకు ఇబ్బంది కలిగే ఏ విషయమైనా సానుకూలంగా స్పందించి మా స్థానిక నాయకులకు కూడా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పేదే తీజ్ పండుగ

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి,మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గిరిజనుల సంస్కృతి,సాంప్రదాయాలను చాటి చెప్పేదే తీజ్ పండుగ అని అన్నారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజి జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి.ఆదివారం కేశంపేట మండలంలోని దేవుని గుడి తండాలో తీజ్ వేడుకలలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు హాజరయ్యారు.పెద్ద ఎత్తున మహిళలు,యువతులు,యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో



మహిళలతో కలిసి ఆడిపాడారు.అనంతరం సమీప వాగులు,చెరువుల్లో నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో తండావాసులు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు...

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున కార్గే కు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అప్పజెప్పడం దేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రజాపాలన అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. బీసీ సామాజిక వర్గానికి పిసీసీ పగ్గాలు అప్పజెప్పడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి పిసిసి పగ్గాలు అప్పజెప్పడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# మార్పటి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జేఎస్ఆర్



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** భీమదేవరపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు,కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ మార్పటి మహేందర్ రెడ్డి గారి కుమార్తె మార్పటి నిఖిత ఇటీవల మరణించగా నేడు వారిని వారి స్వగృహంలో పరామర్శించి,మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి,వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.
వీరి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సాతూరి రమ ఆంజనేయులు, శనిగరపు ఐలయ్య,బొల్లంపల్లి శ్యామ్,సతిష్,మధుకర్, బొల్లంపల్లి ఓదెలు తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువ పడ్డగండ్లు మరమ్మత్తులు చేసి వెంటనే నీళ్లు విడుదల చేయాలి

**-డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి**



**అక్షరం విజేత సూర్యాపేట ప్రతినిధి** నేరేడుచర్ల మండలం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్ప రెడ్డి మాట్లాడుతూ
వర్షం వల్ల తెగిన నాగార్జున సాగర్ ఎడమ కాలవలుకట్టలు వెంటనే పూడ్చి వెంటనే నీళ్లు ఇవ్వాలి లేకపోతే మునగాల గేట్ల వరకు ఇచ్చి అయినా ఆదుకోవాలి ఇంకా వరి నాట్లు వేయకుండా చాలా మందిరైతులు ఇబ్బంది పడుతున్నారు నార్లు పోసి ఎక్కువ రోజులు కావడం వలన వెంటనే వరి నాట్లు వేయకపోతే రైతులు నష్ట పోయే ప్రమాదం వుంది నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ వెంటనే చొరువ తీసికొని నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి వర్షాల వల్ల మళ్ళీ గండ్లు పడే ప్రమాదం వుంది కాబట్టి అధికారులు పర్యవేక్షించి ఇంకా ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలి గతంలో కురిసిన వర్షాలకు మునిగిన పంట పొలాలను పరశీలించి నష్టాన్ని అంచనావేసి నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి
ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల బి ఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు నాయకులు ఇనపాలపిచ్చిరెడ్డి, చిట్యాల శ్రీను సైదిరెడ్డి సుదర్శన్ పాల్గొన్నారు..

# చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**-సంఘటన స్థలం చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు మీడియాకు తెలిపారు.పోలీసులు మీడియాకు అందించిన వివరాల ప్రకారం,,,రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద,కర్ణగూడ గ్రామం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు,సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా,గుంతలో పడి సుమారు ఐదు ఆరు రోజులు అయ్యుండొచ్చని స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. మృతదేహాన్ని బయటికి తీయగా, లేత గోధుమ రంగు లాల్చి( చొక్కా ),తెల్లటి పైజామా( ప్యాంటు)తో,ఎడమ చీల మండలం పై ఒక నల్లటి దారం ఉందని గుర్తించారు.మృతి చెందిన వ్యక్తి వయస్సు(55) ఉన్నట్లు పోలీసులు తెలిపారు.కాగా,శవం కుళ్ళిపోయి గుర్తుపట్ట రాకుండా ఉందని పోలీసులు మీడియా ద్వారా తెలిపారు...

# 100 సంవత్సరాలు (సెంచరీ) పూర్తి చేసుకున్న కుమార్ గల్లి సర్వజినిక్ గణేష్ మండలి







**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** శ్రీ సర్వజనిక్ గణేష్ మండలి కుమార్ గల్లి నేటికీ 100
సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బైంసా పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన గల్లి వాసులు.. అదేవిధంగా బస్టాండ్ నుండి వీధుల గుండాల. బ్యాండ్ బాజా భజంత్రీలు మేళాలతో పిల్లల నృత్యాలు మహిళలు ఆరుతులతో వినాయకుడిని ఘన స్వాగతం పలికిన అనంతరం కుమార్ గల్లీలో సార్వజనిక్ గణేష్ సంఘంలో ప్రతిష్టాపన చేయడం జరిగింది.

బైంసా పట్టణంలో పురాణ బజార్ కుమార్ గల్లీలోని అన్ని కులాలు కలిసి పూర్వం నుండి ఐక్యత తో గణపతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది బైంసా పట్టణంలో గణపతి స్థాపన గోపాలకృష్ణ మందిరం బ్రాహ్మణ గల్లీలో, హాతి గణేష్ నాయిగల్లి లో, పురాణ బజార్ కుమ్మరి గల్లీలో మొదట స్థాపన చేసారు. బ్రిటిష్ పాలన, రజాకార్ పాలన ను అంతం చేయడానికి మన భారత దేశ ప్రజల జాగృతి కోసం, ఐక్యత కోసం శ్రీ బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తి తో అందరం కలిసి గణపతి నవరాత్రులు జరుపుకుంటున్నాం.. ఈ గణపతి స్థాపించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా గల్లి పెద్దల సలహాలు సూచనలు తీసుకొని గణపతి చరిత్ర తెలుసుకొని ఘనంగా ఉత్సవాలు జరుపుకుందామని సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భజనలు, ఇతర సంస్కృతి సంప్రదాయాలు రాబోయే తరాలకు తెలియజేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు క ఉపాధ్యక్షుడు మడుగుల సాయినాథ్. రామ్ లాల్. గంగాధర్. సత్యనారాయణ. సాయినాథ్. శివ కుమార్. గల్లి పెద్దలు మహిళలు చిన్నపిల్లలు పాల్గొన్నారు.

# సుందరం హౌసింగ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మానం



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** గురుపూజోత్సవం సందర్భంగా ప్రముఖ హౌసింగ్ లోన్ ఫైనాన్స్ కంపెనీ అయినటువంటి సుందరం హౌసింగ్ ఫైనాన్స్ సూర్యాపేట బ్రాంచ్ వాళ్ళు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఉన్న ఉపాధ్యాయులందరిని సన్మానించడం జరిగింది మరియు విద్యార్థులందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుందరం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఖమ్మం క్లస్టర్ మేనేజర్ రవి ప్రసాద్ మరియు బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పూర్ణచంద్ర వారి యొక్క బ్రాంచ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com